విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 23 - 12 - 2024

# రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్ల ను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- పరిటాల సునీత చేతుల మీదుగా బిందు సేద్య పరికరాలు పంపిణీ
- కూటమి ప్రభుత్వం లో. రైతులకు అందుబాటులో డ్రిప్
- కరవు ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్



చెన్నే కొత్తపల్లి, డిసెంబర్ 22 (అనంత ప్రభ)
రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాలలో రైతులకు ఎమ్మెల్యే పరిటాల సునీత చేతుల మీదుగా బిందు సేద్య పరికరాలను రైతులకు పంపిణీ చేశారు.రాష్ట్రానికి డ్రిప్, స్ప్రింక్లర్లను మొట్టమొదట తీసుకొచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబేనని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాప్తాడు నియోజకవర్గానికి మళ్లీ పెద్ద ఎత్తున డ్రిప్పు, స్ప్రింక్లర్లను మంజూరు చేశారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో వీటిని రైతులకు పంపిణీ చేసే కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. చెన్నేకొత్తపల్లి వద్ద జరిగిన ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏపీఎంఐపీ అధికారులు, కంపెనీ ప్రతినిధులు, స్థానిక టీడీపీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన రైతులకు ఇక్కడ డ్రిప్పు, స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత మళ్లీ రైతు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. అందుకే రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని.. ఉన్న సాగునీటి వనరులతో పంటలు సాగు చేస్తున్న రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ఆ రోజుల్లోనే ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు అనంతపురం జిల్లా రైతుల కష్టాలు ప్రత్యక్షంగా చూశారన్నారు. సింగపూర్ కి వెళ్లినప్పుడు అక్కడ టెక్నాలజీ చూసి తొలిసారి తెలుగు రాష్ట్రాలకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు తీసుకొచ్చారన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో డ్రిప్పు స్ప్రింక్లర్లు రైతులకు సరిగా ఇవ్వక.. వందల కోట్ల రూపాయల పంటలు నష్టపోయారన్నారు. మళ్లీ తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇస్తున్నామన్నారు. 5ఎకరాల వరకు ఉన్న రైతులకు 90శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే చెన్నేకొత్తపల్లి మండలంలో 420 మందికి, కనగానపల్లి మండలంలో 318 మందికి, రామగిరి మండలంలో 127 మంది రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నామన్నారు. ఇవాళ ఒక్కరోజే 60 మంది రైతుల సంబందించి 73.8 హెక్టర్లకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నట్టు వివరించారు. మొత్తం దీని విలువ 58లక్షల 63వేలు కాగా.. ప్రభుత్వవారు మంజూరు చేస్తున్న రాయితీ 48లక్షల 48వేలు ఉంటుందని.. రైతులు చెల్లించాల్సిన మొత్తం 13లక్షల 88వేలు మాత్రమేనన్నారు. త్వరలో 10ఎకరాల రైతులకు కూడా 90శాతం సబ్సడీతో డ్రిప్ సౌకర్యం కల్పించేలా చూడాలని ముఖ్యమంత్రి గారిని, వ్యవసాయశాఖా మంత్రి గారిని కోరినట్టు చెప్పారు. ఈ డ్రిప్పు, స్ప్రింక్లర్లు పార్టీలకతీతంగా అందిస్తున్నామని.. రైతుల్లో పార్టీలు చూడమన్నారు. కానీ ఎవరైనా అనర్హులు తీసుకుంటే కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. మరోవైపు ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఐదేళ్ల తర్వాత డ్రిప్పు, స్ప్రింక్లర్ల పంపిణీతో రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామని.. ఇప్పుడు అసలైన పండుగ కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాలను ఒక విధంగా చూస్తే.. అనంతపురం జిల్లాను మాత్రం ప్రత్యేకంగా చూశారన్నారు. అందుకే గత టీడీపీ ప్రభుత్వంలో 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా 90శాతం సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందక రైతులు కర్ణాటక ప్రాంతం నుంచి తెచ్చుకున్నారని.. మరికొంత మంది సెకండ్ హ్యాండ్ వాటిని తక్కువ రేట్లకు కొని తెచ్చుకున్న పరిస్థితులు చూశామన్నారు. కానీ ఇప్పుడు చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కాగానే రైతులకు డ్రిప్పు, స్ప్రింక్లర్లు పెద్ద ఎత్తున మంజూరు చేస్తున్నారన్నారు. దీనిని బట్టే రైతులకు మంచి చేసే ప్రభుత్వం ఏది.. రైతులకు మంచి చేసే నాయకుడు ఎవరో అర్థమవుతోందన్నారు. రైతులంతా ఉన్న నీటిని, ప్రభుత్వ సహకారాన్ని తీసుకుని.. వ్యవసాయం అంటే భారం కాదు.. అది సిరులు కురిపించే వృత్తి అన్నది మరోసారి నిరూపించాలని శ్రీరామ్ పిలుపునిచ్చారు..

## డిసెంబర్ 26వ తేదీ సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి
## సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి పాల్యం నారాయణస్వామి



శింగనమల, డిసెంబర్ 22 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం సిపిఐ మండల కార్యదర్శి చెన్నప్ప యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి లు హాజరయ్యారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాల్యం నారాయణ స్వామి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనునిత్యం పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతోందని, పార్టీలోని సంఘాలు, వారి వారి సమస్యల సాధన కోసం నిరంతరం ఉద్యమిస్తున్నాయని, అలాంటప్పుడు ప్రజల్లో చైతన్యం నింపి పార్టీ బలోపేతం కోసంసభ్యత్వం పెంచుకోవాలని సూచించారు, బూర్జువా పార్టీలు ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు గుప్పించి ప్రజలను మోసం చేసి గెలుస్తున్నారని, గద్దెనెక్కిన తర్వాత గుప్పించిన హామీలు గంగలో కలిసిపోతున్నాయని, నిరంతరం కమ్యూనిస్టులుగా మనం ప్రజల్లో ఉండి ఎన్నికల్లో పోటీ చేసి గెలవలేక పోతున్నామని కారణాలను నెమరేసుకుని పోటీకి సిద్ధం కావాలన్నారు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించే భారత కమ్యూనిస్టు పార్టీ నూరవ వసంతం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ జెండాను వాడవాడలా రెపరెపలాడించాలన్నారు, భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలను పండుగ వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు,

నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి చెన్నప్ప యాదవ్ లు మాట్లాడుతూ ప్రజా సమస్యలే ధ్యేయంగా ఉద్యమాలు చేస్తున్నామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నామన్నారు, సర్పంచ్ కౌన్సిలర్ నుండి వార్డు మెంబర్
వరకు పోటీ చేస్తామని తెలిపారు,

ఈ కార్యక్రమంలో సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి డి పెద్దయ్య, గార్లదిన్నె మండల కార్యదర్శి వన్నూరు స్వామిఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి మధు యాదవ్, బయన్న,నేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసే మధు, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, మండల కార్యదర్శి ఓబుళపతి, రైతు సంఘం నాయకులు రామకృష్ణ, లలితమ్మ,చేపల రామాంజి, నారప్ప, వెంకటరాముడు, తిరుపతయ్య వెంకటలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు,

## ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించండి. సిఐటియు



కూడేరు, డిసెంబర్ 22 (అనంత ప్రభ)
ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకత్వం డిఎం%డ%హెచ్ఓ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయిస్తున్నారని ఫీల్డ్ వర్క్ చేయాల్సిన ఆశలను హెల్త్ సెంటర్ ల వద్ద ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం ఐదు వరకు కూర్చోవాలని ఎంఎల్ హెచ్.పీలు సచివాలయాల వద్దకు రావాలని ఏఎన్ఎం లు వేధింపులకు గురి చేస్తున్నారని హెల్త్ సెంటర్ దగ్గర సచివాలయాల దగ్గర ఆశలు కూర్చోవాల్సిన అవసరం లేకుండా తగు ఉత్తర్వులు ఇవ్వాలని కోరాం ఎన్ సి డి సి డి ఆశాలతో చేయిస్తున్నారు, తాడిపత్రిలో డ్రైడేఫ్రైడే కార్యక్రమం ఉదయం 6 గంటలకే విధుల్లోకి రావాలని ఆశలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఏఎన్ఎం అక్కడ ఆశ వర్కర్ ను ప్రతిరోజు మానసికంగా ఇబ్బంది పెడుతూ ఏరియాలో ప్రతినెల 8 మంది గర్భవతులు ఉండాలిని లేకపోతే నీకు జీతం రాయను అని ఎమ్ ఎల్ హెచ్ పీ లు బెదిరిస్తోన్నారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు.పీహెచ్సీ లో టీబీ పేషెంట్ల గల్ల పరీక్షకు గల్ల డబ్బాలు ఆశల తీసుకెళ్లి టెస్ట్ చేయించాలి ఈ పని నుండి ఆశలను మినహాయించాలని ఒక ఆశాకు 3000 నుండి 6000 వరకు జనాభా ఉంది ఆశాలకు పని భారం ఎక్కువైందిని అదనపు ఆశల రిక్రూట్మెంట్ చేయాలని, ఉరవకొండ ఆశ వర్కర్ ఆత్మహత్యాయత్నానికి కారణమైన ఎమ్ ఎల్ హెచ్ పి
ను సస్పెండ్ చేయాలని డి ఎం హెచ్ ఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఎవరు హెల్త్ సెంటర్ల వద్ద సచివాలయాల వద్ద కూర్చోవాల్సిన అవసరం లేదు ఎవరైనా బలవంతం చేసి కూర్చోవాలని చెప్తే పై అధికారులకు తెలియచేయాలని చెప్పారు, టీబీ పేషంట్ల గళ్ళ పరీక్షలు ఆశాలకు సంబంధం లేదు. పేషెంట్లను పిహెచ్సికి పంపించే పని మాత్రమే ఆశలు చేయాలి ఆశలకు సెలవుల అవసరమైతే నేరుగా ఆశ నోడల్ ఆఫీసర్ల పర్మిషన్ తీసుకొని వెళ్ళవచ్చు అని చెప్పారు మిగిలిన అంశాలన్నీ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. డి ఎం హెచ్ ఓ ను కలిసిన వారిలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగమణి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ సిఐటియు ఉపాధ్యక్షులు ఏటీఎం నాగరాజు,చంద్ర పాల్గొన్నారు

## కమలపాడులో విజన్ హైస్కూల్ ఆధ్వర్యంలో జాతీయ గణిత మరియు రైతు దినోత్సవం





యాడికి, డిసెంబర్ 22 (అనంత ప్రభ)
యాడికి మండలము కమలపాడు గ్రామంలో విజన్ హైస్కూల్ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ గారి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి కమలపాడు గ్రామ ప్రజల చేత పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ రామానుజన్ గారు అతి చిన్న వయసులోనే గణితం పట్ల అసాధారణ ప్రతిభ కనబరిచి, భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాలకు ఇనుమడింపజేశారని, ఆయన రాసిన పుస్తకాలలోని సమస్యలకు సమాధానం కనుక్కోవడానికి ఇప్పటి శాస్త్రజ్ఞులకు కూడ కష్టతరమని, దీనిని బట్టి ఆయన మేధో సంపత్తి ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని వివరించడం జరిగింది. గణితం గురించి యాక్టివిటీల రూపంలో విజన్ విద్యార్థుల ప్రదర్శన తల్లిదండ్రులను, గ్రామస్థులను అలరించాయి. అలాగే విజన్ విద్యార్థులు డిసెంబర్ 23 న జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ర్కెతులు పడే కష్టాన్ని కూడా నాటిక రూపంలో వివరించారు, ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు


## కేంద్ర హెూంశాఖ మంత్రి వ్యాఖ్యాలపై రౌండ్ టేబుల్ సమావేశం




అనంతపురం, డిసెంబర్ 22 (అనంత ప్రభ)
అనంతపురం ప్రెస్ క్లబ్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై కేంద్ర హెూంశాఖ మంత్రి గారు అమిత్ షా వ్యాఖ్యాలపై రౌండ్ టేబుల్ సమావేశంలో తీవ్రంగా ఖండించిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది ఓబులేసు మాదిగ గారు పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశానికి వెన్నుతిచ్చినటువంటి మహానుభావుడు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మేధావి ఈరోజు ఈ హెూమ్ శాఖ పదవి రాజకీయ పార్టీలు గా వ్యవహరిస్తున్నటువంటి ఓటు హక్కు రూపొందించిన రూపకర్త బాబా అంబేద్కర్ గారిని మరచి ఈరోజు పార్లమెంటరీ సమావేశంలో మాట్లాడిన వ్యాఖ్యలను తీవ్రంగా ఎస్సీ ఎస్టీ జేఏసీ సాకే హరి గారి ఆధ్వర్యంలో జరిగిన ప్రజా కుల సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగినది ఈ సందర్భంగా దేశంలోని ప్రజలను ప్రజా సంఘాల లను మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదని ఒక ప్రధాని మోడీజీ గారు కూడా పదమైన అంబేద్కర్ గారికి తలవంచి నమస్కరించిన విషయం గుర్తుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు భవిష్యత్తులో ఆయన బిజెపి నుండి బర్తరఫ్ చేసి తొలగించాలని ఆయన కోరారు లేని పక్షాన ఆందోళన చేసామని తెలిపారుఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు దళిత సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది

## రూ 10,116లు అన్న దాన సేవకు విరాళ%శీ





ఉరవకొండ, డిసెంబర్ 22 (అనంత ప్రభ)
ఉరవకొండ పట్టణంలో ప్రసిద్ధి చెందిన అయ్యప్ప స్వామి దేవస్థానంలో కర్ణాటక భక్తురాలు ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా పుట్టినరోజు సంధర్భంగా శ్రీమతి నిర్మల పాలాక్షి దంపతులు రూ పదివేల నూ టపదహార్లు విరాళం అందజేసినట్లు అన్నదాన సేవ సమితి అధ్యక్షులు పంచాయతీరాజ్ డిఇఇ మీనుగ వెంకటేశులు తెలిపారు. కర్నాటక రాష్ట్రం హెుసపేట వాస్తవ్యులు శ్రీమతి మరియు శ్రీ నిర్మల పాలాక్షి గారు నిత్య అన్నదాన కార్యక్రమం కోసం శాస్వత దాత గా రూ.10116/ చెల్లించినారు. దేవస్థానంలో పడిపూజలు, అన్నదాన సేవలుజోరుగా సాగుతున్నాయి.
ఈ కార్యక్రమంలో నిత్య దాతలు కాయగూరలు:: శ్రీ నున్నాబాలాజీ, ఆకుకూరలు:: శ్రీ మీనుగ లాలుస్వామి, పెరుగు:: శ్రీ లక్ష్మీ మిల్కుడైరీ, మారుతి,శ్రీజ పాలు అన్నదాన సేవా సమితి అధ్యక్షులు మీనుగ వెంకటేశులు తెలిపారు. అన్నదాన శాశ్వత దాతలకు అధ్యక్షులు వెంకటేశులుకృతజ్ఞతలు తెలిపారు.

AP 4PG 23 12 2024 MONDAY qxp_Layout 1 23-12-2024 06:36 AM Page 2



# కోడూరు శ్రీ చౌడేశ్వరి దేవిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



యాడికి, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

తాళ్ల ప్రొద్దుటూరు మండలం కోడూరు గ్రామంలోని శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని ఆదివారం యాడికి మండల కేంద్రంలోని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మండల కేంద్రానికి చెందిన దాసరి కృష్ణ శ్రీ చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దాసరి కృష్ణ ఆహ్వానం మేరకు మండల కేంద్రానికి చెందిన విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి, శ్రీరామ గ్రూప్స్ అధినేత కుమ్మెత రామిరెడ్డి, చింతా ఓబుల కొండయ్య, లింగం చంద్రశేఖర్, చారుగుండ్ల చెన్నప్ప, శ్రీ దుర్గమ్మ శారీస్ అండ్ మినరల్ వాటర్ ప్రొప్రైటర్ కాల్వ శ్రీనివాసులు, ఉడుముల వెంకటేష్, గుండా దేవేంద్ర, తిరంపురం లక్ష్మయ్య, కుండా లక్ష్మీనారాయణ తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం దాసరి కృష్ణ ఏర్పాటుచేసిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుక



యాడికి, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని స్టార్ పారడైజ్ హైస్కూల్లో గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ నాగేంద్ర మాట్లాడుతూ గణిత శాస్త్రంలో శ్రీనివాస రామానుజన్ సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అతి చిన్న వయసులో గణిత శాస్త్రవేత్తగా ఎదిగిన వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని తెలిపారు. శ్రీనివాస రామానుజన్ నెంబర్ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశినేత్ర, తహరున్, విద్యార్థులు పాల్గొన్నారు.

# లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయల చెరువు గ్రామంలో లీలావతి వృద్ధాశ్రమము నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. డాక్టర్ శ్రీనివాసులు 15వ వర్ధంతి సందర్భంగా అతని భార్య భాగ్యలక్ష్మి, కూతురు కలసి ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి మరియు ఆశ్రమంలోని వృద్ధులు శ్రీనివాసులు కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు

# టిడిపి సీనియర్ నాయకులు బండారు రవి కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు



అనంతపురం, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారి, తండ్రి శింగనమల నియోజకవర్గ సీనియర్ నాయకులు బండారు నారాయ స్వామి చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ఎంతో మందికి ఎన్నో సహాయాలు చేసిన బండారు నారాయణస్వామి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బండారు రవి కుమార్ గారి జన్మదిన సందర్భంగా స్వగృహం నందు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి నాయకులు రమణ యాదవ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా దేవుని ప్రార్థిస్తున్నానన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కింపు వాయిదా





ఆత్మకూరు, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆదివారం సంధర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి మరియు కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూవ-ము" నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం మరియు హెూమము నందు పాల్గొనడమైనది . అదేవిధంగా శ్రీయుత కమిషనర్ , దేవదాయ ధర్మదాయ శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు దేవస్థానంలో పనిచేయుచున్న సిబ్బందికి డ్రెస్ కోడ్ అమలుచేయడం జరిగింది.రేపటి రోజున నిర్వహించవలసిన హుండీ లెక్కింపు కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల చేత వాయిదా వేయడమైనదని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.బాబు తెలియజేశారు.

# అన్ని గ్రామాలలో మండలాలలో నూతన కమిటీల నిర్మాణంపై దృష్టి



శింగనమల, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మహా జన నేత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న పిలుపుమేరకు గత 30 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం నిరంతరము పోరాటం చేసినటువంటి యోధుడు మహా జననేత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆలు పెరగని పోరాటం జాతికి ఎనలేని చేసిన సేవలు ఆయన సమాజానికి ఒక స్ఫూర్తి మా దగ్గర రిజర్వేషన్ పోరాట సమితి మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాలలో మండలాలలో నూతన కమిటీలను పునర్నించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మూలో జాతీయ అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి పెద్దల పర్యటించినప్పుడు నిర్మాణంపై దృష్టి పెట్టి యువతరాన్ని ముందుకు తీసుకురావాలని ఆదేశించడం జరిగినది కనుక ప్రాధాన్యత ఇస్తూ కమిటీలను పూర్తిచేయాలనిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్ప ఈ కార్యక్రమ సభ అధ్యక్షులు ఎమ్మెస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర టీచర్ పుల్లన్న నాగేంద్ర యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీను సీనియర్ నాయకులు చిన్న జలాలంపురం.ఓబులేసు సింగనమల మండల అధ్యక్షులు పవన్ సాయి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నూర్ భాషా (దూదేకుల) ముస్లిం ప్లీనరీ మీటింగ్ సమావేశంలో నూర్ భాషా దూదేకుల సంఘం గౌరవ అధ్యక్షుడు కోటి గంటి నబిరసుల్




తాడిపత్రి, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

జై జయహెూ ఇండియన్ ముస్లిం (దుదేకుల) ప్లీనరీ మీటింగ్ సమావేశంలో

సమాచార హక్కు పరిరక్షణ సంఘం అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు నూర్భాష ముస్లిం (దూదేకుల) సేవా సంఘంగౌర అధ్యక్షులు కోటి గంటి నబి రసూల్ ఆ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ ప్లీనరీకి, జన గర్జన, సమావేశం కి విచ్చేసిన, ఆంధ్ర, తెలంగాణ, తమిళ, కర్ణాటక, రాష్ట్ర అధ్యక్షులకు, మరియు, మత పెద్దలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ

నూర్ భాషా సభ్యులు కులం దూదేకుల అని పిలుస్తూ ఉన్నారు కానీ దూదేకుల అనే పదం మా వృత్తి దూది ఏకడం పరుపులు తయారు చేసేవాళ్లం కాబట్టి దూదేకుల అని పిలుస్తూ కులం పేరుగా పిలవడం జరిగినది కానీ ఇప్పుడు మాకు నూర్ భాషా అనే జీవో రావడం జరిగినది ఇప్పుడు మా కులస్తులు అధికారులుగా కలెక్టర్ లు ఎస్పీలు డీఎస్పీలు సిఐలు ఎస్ఐలు మున్సిపల్ చైర్మన్ లు జిల్లా పరిషత్ జడ్పీ చైర్మన్ లు టీచర్లులు డాక్టర్లులు కోర్టు జడ్జిలు లాయర్లులు సాఫ్ట్వేర్ ఇంజనీర్లు మరెన్నో అధికారులుగా ఉన్నారు కాబట్టి అన్ని పార్టీలు జెండా ఉన్న మా జాతి మా కులం నూర్ భాషా ముస్లిం (దూదేకుల) జండా ఎజెండాగా అందరం కలిసికట్టుగా ఇస్లాం (దూదేకుల) అని జీవో 20 లక్షలు జనాభా ఉన్న నూర్ భాషా 5 లక్షలు జనాభా చూపడం చాలా బాధాకరంగా మా నూర్ భాషా జనాభా 20 లక్షలు పైగా ఉన్నామని ఎమ్మెల్యేగా ఎంపీగా ఎమ్మెల్సీగా చట్టసభల్లోనూర్ భాషా కులస్తులని ఆకాశం ఇవ్వాలని కోరుచున్నాము ఏ ప్రభుత్వం వచ్చినా లెటర్ లో రాసి ఇవ్వడం అడగడం జరుగుతున్నది ఈ సమావేశం మీటింగ్ లో అందరూ ఐకమత్యంతో కలిసి సాధిద్దాం నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సభ్యులు ప్రతి ఒక్కరూ వర్షం పడుతుండగా ఇంత దూరం మన నూర్ భాషా మన జాతి మీటింగ్ కి రావడం పాల్గొనడం కలవడం చాలా సంతోషకరంగా ఉన్నది తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సెక్రెటరీ ట్రెజర్ కార్యదర్శిలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అన్ని జిల్లాల అధ్యక్షులు సెక్రెటరీ ట్రెజరర్ అన్ని నియోజకవర్గ పట్టణ అధ్యక్షులు సెక్రెటరీ ట్రెజరర్ కార్యదర్శులు మత పెద్దలు, పాల్గొన్నారు

# అబాకాస్ వేదిక్ గణితంలో జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రతిభ



ఉరవకొండ, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

అబాకస్ మరియు వేదిక్ మాథ్స్ జోనల్ లెవల్ కాంపిటీషన్ 2024- 2025 ఆదివారం విశ్వమ్ ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ వారు అనంతపురం నందు నవత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించారు.ఇందులో భాగంగా వందలాది విద్యార్థులు జిల్లాలోని వివిధ స్కూల్ల నుండి పాల్గొన్నారు. ఇందులో ఉరవకొండ నుండి జ్యోతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి సీనియర్ లెవల్ వన్ విభాగంలో చాబాల గ్రామానికి చెందిన %+%.శశికిరణ్ పాల్గొని మూడవ స్థానంలో నిలిచి చాబాల ఘనత ను జిల్లా వ్యాప్తంగా మారు మోగించాడు.అందుకు గాను స్కూల్ యాజమాన్యం ,ఉపాధ్యాయ బృందం అభినందించి గత రెండు సంవత్సరాలు గా పదవ తరగతి లో మండలం ఫ్రస్ట్ మరియు సెకండ్ స్థానాలను అదే అదే గ్రామం చాబాల నుండి వచ్చిన విషయాన్ని

# పండు టాకులకు అన్నదానం



ఉరవకొండ, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

దానాలోకెల్లా అన్నదానం మహాదానమని ఉరవకొండ పట్టణ పోలీస్ సర్కిల్ అధికారిమహానంది పేర్కొన్నారు.పట్టణ కేంద్రంలోని ఓ వృద్ధాశ్రమంలో పండు టాకులకు ఆయన అన్నం వడ్డించి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యాయులు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన సేవా కార్యక్రమంలోపాల్గొని తరించారు.ఉరవకొండ మండల కేంద్రంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలక బాలరామాంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలోని అనాథ వృద్ధాశ్రమంలో అనాథలకు రురల్ సిఐ మహానంది ద్వార ఆనాధులైన వృద్ధులకు భోజన ఏర్పాట్లు చేయించారు,

ఈ సందర్భంగా సిఐ మహానంది మాట్లాడుతూ ఈ కార్యక్రమం తనతో చేయించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు వల్ల మరెందరో అనాథలైన వృద్ధులను ఆదుకోవాలని కోరుచున్నానని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఆర్పి రాజు ,ఓబయ్య ,ఎల్లప్ప, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్సీపీ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుగా జల్లిపల్లి దేవేంద్ర



కూడేరు, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని జల్లిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త జల్లిపల్లి దేవేంద్రను వైయస్సార్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు దేవేంద్ర విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్సార్సీపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి, ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డికి అనంతపురం జిల్లా వైయస్సార్సీపి బీసీ నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ, నా మీద నమ్మకంతో నాకు పార్టీ బీసీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికి చేయడంతో నాపై ఎక్కువ బాధ్యతలు పార్టీ అప్పగించిందని వైయస్సార్ పార్టీ కోసం ప్రజల సమస్యల కోసం నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేస్తామని జిల్లా వ్యాప్తంగా వైయస్సార్సీపి నాయకులు ప్రజాప్రతినిధులను వారితో సంప్రదించి ముందుకెళతామని ఈ సందర్భంగా ఆయన విలేకరులకు తెలియజేశారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ




శింగనమల, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ నాయకులు సురేంద్రబాబు గుంటుపల్లి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేశులు కుమారుడు నెట్టెం శివ కుమార్ నూతనంగా నిర్మించిన ధన్వంతరి ఆసుపత్రి ప్రారంభోత్సవానికి హాజరై అలాగే కెసి.రామన్న ఆసుపత్రి సందర్శించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ,మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నవారు

# బండారు రవికుమార్ గజమాలతో సత్కరించిన దండు శ్రీనివాసులు



శింగనమల, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే. బండారు శ్రావణి శ్రీ తండ్రి బండారు రవికుమార్ జన్మదిన వేడుకల శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆకుల ఆంజనేయులు,ఎంపీపీ కదిరప్ప, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్,ఆకుల బాబు జడ్పిటిసి రామకృష్ణ,చల్ల నాగరాజు, మాజీ ఎంపీటీసీ కుల్లాయప్ప, నిదనవాడ చంద్రాయుడు, భయపరెడ్డి, దళిత సంఘాల నాయకుడు చిన్న ఆంజనేయులు యూనిట్ ఇన్చార్జి దండు ప్రకాష్, రంగస్వామి, నల్లప్ప, తదిత టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# యువజన విభాగాన్ని బలోపేతం చేయండి సాకే చంద్రకు వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత




అనంతపురం, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధంగా యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కావడంతో ఆదివారం సాయంత్రం పెద్ద ఎత్తున యువతతో అనంత వెంకటరామి రెడ్డిని ఆయన స్వగృహంలో సాకే చంద్రశేఖర్ కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈనెల 27వ తేదీన విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యువకులకు సూచించారు. పార్టీలో కష్టపడిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. అంతకుముందు అనంత వెంకట రామిరెడ్డి స్వగృహం వద్ద యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరం చేసుకున్నారు.

# ఆకుల మల్లేశ్వరి అదృశ్యం



ఉరవకొండ, డిసెంబర్ 22 (అనంత ప్రభ)

ఈనెల 13. వతేది నుండి ఆకుల మల్లేశ్వరి అనే మహిళ కనపడటం లేదంటూ ఆమె తల్లి శాంతమ్మ ఉరవకొండ పోలీస్ స్టేషన్లో పిర్యాదుచేశారు. ఈ మేరకు ఉరవకొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు సీఐ మహానంది తెలిపారు.ఎవరికైనా ఈమె ఆచూకీ తెలిసినవారు ఉరవకొండ పోలీస్ వారికి తెలియజేయగలరని విడుదల చేసిన ప్రకటన లో తెలిపారు.సీఐ -9490108514, ఎస్సై -9440740876.

AP 4PG 23 12 2024 MONDAY qxp_Layout 1 23-12-2024 06:36 AM Page 3











# కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

గుడ్డు సులభంగా పొందగలిగే ఆహారం ఇది మీ జుట్టు సమస్యను అధిగమించడానికి మంచి పరిష్కారం. జుట్టుకు కోడిగుడ్డు రాసుకోవడం వల్ల జుట్టు రాలిపోకుండా నిరోధించడమే కాకుండా మీ జుట్టుకి కావసిన అనేక పోషక విలువలు అందిస్తుంది. ముఖ్యంగా పోషకాలు, బయోటిన్ మరియు బి-కాంప్లెక్స్ విటమిన్లు కోడి గుడ్డు లో లభిస్తాయి ఇవి మీ జుట్టును మూలాల నుండి బలోపేతం చేసి కొత్త జుట్టును పరగడానికి సహాయపడుతుంది మరుయు జుట్టును ఒత్తుగా చేస్తుంది.

కోడిగుడ్డు జుట్టుకు రాసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు

కొన్నిసార్లు జుట్టు మధ్యలో విరిగిపోతుంది తెగిపోతూ ఉంటుంది. ఈ కారణంగా జుట్టు పెరగడం ఆగిపోతుంది. ఈ పరిస్థితిలో కోడి గుడ్డు లో ఉండే పచ్చసొన జుట్టుని దృఢంగా చేయడానికి సమర్ధవంతంగా పనిచేస్తుంది ఎందుకంటే గుడ్డు పచ్చసొనలో ఉన్న లుటిన్ జుట్టును దృడంగా చేసి జుట్టు తెగిపోకుండా కాపాడుతుంది.

జుట్టు ప్రకసవంతగా చెస్తుంది

జుట్టు పెద్దదిగా దట్టంగా మరియు బలంగా ఉంటే సరిపోదు జుట్టు ఒత్తుగా దృఢంగా ఉండటంతోపాటు జుట్టు తేమగా ప్రకాశవంతంగా కలిగి ఉండటం కూడా అవసరం. జుట్టులో మెరిసే కారణంగా జుట్టు ఆకర్షణగా అందంగా కనిపిస్తుంది. దీని కోసం మీరు తరచూ బ్యూటీ పార్లర్ లేదా సెలూన్‌కి వెళ్లి వివిధ ఉత్పత్తులకు డబ్బు ఖర్చు చేస్తారు కానీ దాని ప్రభావం కొన్ని రోజులు మాత్రమే ఉంటుంది. అదే సమయంలో జుట్టుకి రసాయనాలు వాడడం ద్వారా జుట్టు సహజ ప్రకాశాన్ని కోల్పోతుంది. ఈ సందర్భంలో జుట్టుకి కోడిగుడ్డు రాసుకోవడం వల్ల ఈ సమస్యను సహజంగానే చాలావరకు పరిష్కరించుకోవచ్చు. కోడి గుడ్డు తెల్ల సోనలో ఉండే ప్రోటీన్ మీ జుట్టును పోషించి ఆరోగ్యకరమైన షైన్‌ని ఇస్తుంది.

జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

జుట్టుకు 70 శాతం ప్రోటీన్ అవసరమని . ఈ సందర్భంలో గుడ్లలోని ప్రోటీన్ మీ జుట్టుకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తుంది. ఇది మీ జుట్టు నిర్మాణంలో దెబ్బతిన్న కెరాటిన్ నయం చేసి జుట్టు రాలడాన్ని నివారిస్తుంది

గుడ్డు తెల సోన



కోడి గుడ్డు లో ఉన్న తెల్ల సోనలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులో నియాసిన్, రిబోఫ్లేవిన్, మెగ్నీషియం, పొటాషియం మరియు సోడియం వంటి ఖనిజాలు ఉంటాయి ఇవి జుట్టు పెరగడానికి సహాయపడతాయి. జిడ్డుగల జుట్టు ఉన్నవారు కోడి గుడ్డు లో ఉన్న తెల్లసొన మాత్రమే వాడాలి ఎందుకంటే ఇది మీ జుట్టు చర్మంపై ఉండే జిడ్డు ఉత్పత్తిని నియంత్రించడానికి సహాయపడుతుంది.

గుడ్డు-పచ్చసొన

గుడ్డు పచ్చసొన కూడా ప్రోటీన్ అధికంగా ఉంటుంది (తెలుపు కంటే తక్కువ). బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు ఫోలిక్ ఆమ్లం యొక్క గొప్ప మూలం. గుడ్డు పచ్చసొనలో ఉన్న కొవ్వు జుట్టును బాగా కండిషన్ చేస్తుంది. పొడి మరియు ఎక్కువ తేమ లేని జుట్టు ఉన్నవారు కోడిగుడ్డు పచ్చసొన వాడాలి.

మొత్తం గుడ్డు

పచ్చసొన మరియు తెల్లసొనలో రెండూ ప్రోటీన్ యొక్క మంచి మూలం అయినప్పటికీ, గుడ్డు తెలుపు మరింత పోషకమైనది. మీరు మొత్తం గుడ్లను ఉపయోగిస్తే, మీరు పచ్చసొన మరియు గుడ్డు యొక్క రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. సాధారణ మరియు మిశ్రమ జుట్టు ఉన్న మహిళలకు మొత్తం గుడ్ల వాడితే మంచిది.

# మొఘల్ చక్రవర్తులకు ఎండు అల్లం అంటే ఎందుకంత ప్రేమ?



ఎండు అల్లాన్ని మొఘల్ చక్రవర్తులు సౌంత్ లేదా సోంత్ అని పిలుస్తారు. ఇప్పటికీ చాలా రాష్ట్రాల్లోని ప్రజలు దీన్ని అలానే పిలుస్తారు. భారతీయ సుగంధ ద్రవ్యాల్లో ఇది కూడా ఒకటి. మొఘలులకు ఎండు అల్లం అంటే ఎంతో ఇష్టం. వండిన ప్రతి వంటకంలోనూ దీన్ని వేసి వండాల్సిందే. ఇది చైనాలో పుట్టిందని చెబుతారు, కానీ కొంతమంది దీని పుట్టిల్లు భారత దేశమే అంటారు. ఎండు అల్లం వాడడం అనేది ఐదు వేల సంవత్సరాల నుంచి ప్రారంభమైందని చరిత్రకారులు చెబుతారు. క్రీస్తుపూర్వం ఏడు - ఎనిమిది శతాబ్దాలలో రచించిన ఆయుర్వేద గ్రంథం 'చరక సంహితం'లో 'హరిద్వర్గ' అధ్యాయంలో ఈ సోంత్ ప్రస్తావన ఉంది. చైనా నుండి భారతదేశానికి వచ్చిన బౌద్ధ సన్యాసి షాహియాన్ తన పుస్తకంలో కూడా అల్లం గురించి వివరిస్తూ చైనా, భారత దేశంలో దాని సాగు గురించి రచించాడు. ఈ రెండు దేశాల వల్లే అల్లం ప్రపంచ దేశాలన్నింటికీ వ్యాప్తి చెందింది. ఇప్పుడు భారతదేశం అల్లం ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. అమెరికా, సౌదీ అరేబియా వంటి దేశాలకు మన దేశం నుంచే ఎగుమతి అవుతోంది అల్లం.మొఘల్ చక్రవర్తులు మన దేశాన్ని పరిపాలించిన కాలంలో అక్బర్ చక్రవర్తి ఆగ్రాలో అల్లాన్ని అధికంగా పండించేలా చేశారు. అలాగే అక్కడి నుంచి లాహోర్‌కు కూడా రవాణా చేసేవారు. ఎండు అల్లానికి పెద్ద మార్కెట్ అప్పట్లో లాహోర్లో ఉండేదని చెబుతారు.

## ఆయుర్వేదంలో ముఖ్య పాత్ర




ఆయుర్వేదంలో పొడి అల్లానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీన్ని చాలా ఔషధాలలో ఉపయోగిస్తారు. పొడి రూపంలో, కషాయం రూపంలో, మాత్రల రూపంలో, లేహ్యం రూపంలో కొన్ని సంవత్సరాలుగా ఆయుర్వేదంలో దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేద గ్రంథం చెబుతున్న ప్రకారం ఎండు అల్లం పొడి గుండెకు మేలు చేస్తుంది. రక్తస్రావాన్ని నివారిస్తుంది. క్యాన్సర్ నిరోధకంగా కూడా పనిచేస్తుంది. ఆహారంపై ఆసక్తి కలిగేలా చేస్తుంది. అందుకే ఎండు అల్లాన్ని రోజూ ఉపయోగించమని సూచిస్తుంది ఆయుర్వేదం.

## ఎండు అల్లంతో ఇంటి చిట్కాలు



1. కడుపులో మంటగా ఉన్నప్పుడు అల్లం పొడిని కాస్త గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగితే వెంటనే ఆ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.
2. గొంతు నొప్పి లేదా తలనొప్పి చికిత్స కోసం కూడా దీన్ని ఉపయోగించవచ్చు. ఎండు అల్లం పొడిని పేస్టులా తయారు చేసి తల పైన అప్లై చేసుకున్నా, గొంతు పైన అప్లై చేసుకున్నా నొప్పి తగ్గుతుంది.
3.జలుబు నుండి వెంటనే ఉపశమనం కలగాలంటే ఎండు అల్లం పొడిలో కాస్త బెల్లం కలిపి భోజనం చేశాక తినాలి.
4. బరువు తగ్గాలనుకునే వారికి కూడా పొడి అల్లం చాలా మేలు చేస్తుంది. దీనిలో థర్మోజనిక్ ఏజెంట్లు అంటే వేడిని పెంచే పదార్థాలు ఉంటాయి. ఈ అల్లం పొడి శరీరంలోని కొవ్వుని కాల్చి బరువు తగ్గడానికి సాయం పడుతుంది.

# త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?

అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

## త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

## ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్స్యుల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.



గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సిండ్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతి-సారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

మొటిమలు తగ్గిస్తుంది: విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. చర్మాన్ని మృదువుగా

# అరుదైన మౌలిక నీలం పసుపు



## కొబ్బరినూనె,కరివేపాకుతో నూనె..

కొబ్బరినూనె గురించి తెలియని వారు ఉండారు. దీనిలోని పోషకాలు ఆయుర్వేదం ప్రకారం జుట్టుని సంరక్షిస్తుంది. ఇందులో లారిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జుట్టు షాఫ్ట్‌లోకి చొచ్చుకుపోయి ప్రోటీన్‌లా పని చేస్తుంది. ఇక కరివేపాకులో యాంటీ ఆక్సిడెంట్స్, అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టుని పెరిగేలా చేస్తాయి. ఈ రెమిడీని ఉపయోగించదానికి పాన్‌లో కొబ్బరినూనెని వేడి చేసి కొన్ని తాజా కరివేపాకులు వేయండి. దీన్ని వేడి చేసి చల్లారనివ్వండి. దీనిని జుట్టుకి మసాజ్ చేయండి. ఓ రాత్రంతా అలానే ఉంచొచ్చు. లేదా 30 నిమిషాల పాటు ఆగిన తర్వాత షాంపూ చేయండి.

## భృంగరాజ్..

భృంగరాజ్.. ఈ మధ్యకాలంలో ఎక్కువ పాపులర్ అవుతున్న మూలిక ఇది. ఇప్పుడంటే సిటీల్లో ఉన్నవారికి తెలుస్తుంది. కానీ, అంతకుముందు గ్రామాల్లోని వారికి ఇది తెలుసు. ఈ చెట్టులో ఎక్కువగా ఐరన్, విటమిన్ ఇ, మెగ్నీషియం వంటి పోషకాలు ఉన్నాయి. ఇవి జుట్టు కుదుళ్ళని బలంగా చేస్తాయి. నూనెలో ఈ ఆకులు వేసి మరిగించి అది గోరువెచ్చగా అయ్యాక తలకి రాసుకోవాలి. ఇది స్కాల్ప్‌ని బలంగా చేస్తాయి. నిద్రపోయే ముందు తలకి రాయడం వల్ల జుట్టు రాలే సమస్యలు తగ్గుతాయి.

## ఉల్లిపాయ రసం..

ఉల్లిపాయ రసం కూడా జుట్టు పెరిగేలా చేస్తుంది. దీనిలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి జుట్టుని బలంగా చేస్తుంది. ఉల్లిరసాన్ని కొబ్బరి నూనెలో కలిపి అందులోనే మందార, కరివేపాకు ఇతర మూలికలు వేసి ఆయిల్‌ని మరిగించి గోరువెచ్చగా అయ్యాగా తలకి రాయాలి. దీని స్కాల్ప్, హెయిర్‌కి మసాజ్ చేయాలి. కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచండి.

## ఉసిరి పొడి..

ఉసిరి పొడిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. దీనిని రాయడం వల్ల జుట్టు పెరుగుతుంది. ఇందులో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్‌ని ఉత్పత్తి చేసి జుట్టు పెరిగేలా చేస్తుంది. అందుకోసం ఉసిరి ప్యాక్ వేసుకోవచ్చు. ఉసిరిపొడిని నీటితో కలిపి జుట్టుకి ప్యాక్ వేసుకోవాలి. దీని వల్ల జుట్టు రాలడం తగ్గి బాగా పెరుగుతుంది.

# కడుపులో మంటగా ఉందా? ఈ ఆయుర్వేద చిట్కాలతో వెంటనే ఉపశమనం

ఛాతిలో లేదా కడుపులో మంట, కడుపు ఉబ్బరంగా అనిపించడాన్ని గ్యాస్ ప్రాబ్లం అని చెబుతుంటాం. మనలో ఎవరో ఒకరు ఈ సమస్యను ఏదో ఒక సందర్భంలో ఎదుర్కొనే ఉంటాం. కడుపులో గ్యాస్ చేరినపుడు భుక్తాయాసంగా ఉంటుంది. గ్యాస్ పైకి లేదా పక్కలకు విస్తరించినపుడు రకరకాలుగా నొప్పి కూడా వస్తుంది. దీని కోసం మాములుగా యాంటీసీడ్స్(%ూఆఖుఎఱఅం%) వాడుతుంటారు. ఇవి ఎక్కువ కాలం పాటు వాడితే కిడ్నీల మీద దుష్ప్రభావం పడుతుంది. అలా అని మందులు వేసుకోకపోతే రోజువారీ జీవితంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కనుక ఇతర దుష్ప్రభావాలు లేకుండా చిన్న చిన్న చిట్కాలతో కూడా ఈ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు.



ఆయుర్వేద వైద్యులు డాక్టర్ డిక్సా భావ్ సర్ సవలియా ఇన్ స్టాగ్రామ్ ద్వారా అసిడికి కొన్ని చికిత్సల గురించి తెలిపారు. వయసు పెరిగే కొద్దీ పిత్త గుణం ఆధిపత్యం చూపుతుంది. వాత, కఫ దోషాలు బాల్యంలో, ఇంకా వృద్ధాప్యంలో ఎక్కువ ఆధిపత్యంలో ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు.

మనం తీసుకునే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వల్ల ఇలాంటి సమస్యలు వస్తాయని సావలియా పేర్కొన్నారు. ఈరోజుల్లో చాలా మంది కంటికి నచ్చింది లేదా రుచి బావుందని తినేస్తున్నారు. ఫలితంగా జీర్ణసంబంధ ఇబ్బందులు వస్తున్నాయి. అంతేకాదు, పెరిగిన ఒత్తిడి కూడా అసిడిటి సమస్య పెరగడానికి మరో కారణం. తగినంత శారీరక శ్రమ లేకపోవడం, వ్యాయామం గురించి పట్టించుకోకపోవడం వంటివి కూడా కారణాలే అని అభిప్రాయపడ్డారు. 12 వారాల పాటు తీసుకోవాల్సిన ఆయుర్వేద చికిత్సల గురించి మూడు రకాల చిట్కాలను వివరించారు "శరీరంలో మాత్రమే కాదు మనసులో కూడా చేరిన పిత్తం తగ్గించి మీ అసిడిటీ సమస్య నుంచి ఉపశమనాన్ని ఇస్తుంది" అని చెప్పారు.

## ధనియాల కషాయం

ఒక గ్లాసు అంటే దాదాపు 300 మి.లీ. నీళ్లు తీసుకొని దానిలో ఒక టేబుల్ స్పూన్ ధనియాలు, 5 పుదీనా ఆకులు, 15 కరివేపాకులు వేసి 5 నిమిషాల పాటు మరిగించాలి. తర్వాత ఈ కషాయాన్ని వడకట్టి పరగడుపున తీసుకోవాలి.

## సోంప్

ప్రతి భోజనం తర్వాత ఒక టీ స్పూన్ సోంఫ్ నమలడం ద్వారా కూడా కడుపు ఉబ్బరం నుంచి ఉపశమనం దొరుకుతుంది.

## రోజ్ టీ

ఒక కప్పు అంటే దాదాపు 150 మి.లీ. నీళ్లు తీసుకుని 3 నిమిషాల పాటు మరిగించాలి. దానికి కొన్ని ఎండు గులాబి రేకులను చేర్చి మూత పెట్టి ఉంచాలి. 5 నిమిషాల తర్వాత వడగట్టి తీసుకుంటే మంచిది. దీన్ని రాత్రి నిద్రకు అరగంట ముందు తాగితే మంచి గుణం కనిపిస్తుంది.

ఇలా.. 12 వారాల పాటు పైన సూచించిన చిట్కాలు పాటించి చూడండి. తప్పకుండా మీ సమస్య దూరం అవుతుందని ఆమె హామీ ఇస్తున్నారు. కొందరు క్రానిక్ అసిడిటీతో కూడా బాధ పడుతుంటారు. వీటికి ఆయుర్వేదంలో మంచి పరిష్కారాలు ఉన్నాయని ఆమె తన పోస్ట్ లో వివరించారు.

AP 4PG 23 12 2024 MONDAY qxp_Layout 1 23-12-2024 06:36 AM Page 4



# నవ్వాను, ఏడ్చాను.. ఎన్నో కలలు కన్నా.. చివరికి , మిస్టర్ బచ్చన్ హీరోయిన్ షాకింగ్ పోస్ట్





మరికొద్దిరోజుల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. పాత క్యాలెండర్ ప్లేస్‌లో కొత్త క్యాలెండర్ రానుంది. ఈ ఏడాది ఎన్నో విజయాలు, తీపి గుర్తులు, జ్ఞాపకాలు, ఆనందాలు , పరాజయాలు ఉన్నాయి. వాటన్నింటిని తలచుకుంటూ కొత్త సంత్సరంలోకి అడుగుపెడుతోంది ప్రపంచం. సామాన్యులే కాదు ప్రముఖులకు కూడా 2024 ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఇలాంటి మెమొరీస్‌ను పంచుకున్నారు యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.

ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమలో భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాలో ఆమెకు హీరోయిన్‌గా అవకాశం దక్కింది. మంచి హైట్, వైట్ స్కిన్ టోన్ , హాట్ లుక్స్ ఉండటం భాగ్యశ్రీకి కలిసొచ్చే అంశం. మిస్టర్ బచ్చన్‌లో ఆమె అందాలను అద్భుతంగా చూపించి సినిమాకు హైప్ తీసుకొచ్చారు దర్శకుడు హరీష్ శంకర్. టీజర్, ట్రైలర్, పోస్టర్లలో భాగ్యశ్రీ నడుము, నాభి అందాలతో భాగ్యశ్రీ కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిల్చింది.

స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్ట్ 15న రిలీజైన మిస్టర్ బచ్చన్‌కు మిక్స్‌డ్ టాక్ వచ్చింది. సినిమా కంటే పాటలే అద్భుతంగా ఉన్నాయని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన‌ర్లు, యూట్యూబర్లు దర్శకుడు హరీష్ శంకర్‌ను ట్రోల్ చేశారు. దీనికి హరీశ్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారనుకోండి అదే వేరే విషయం. అయితే మిస్టర్ బచ్చన్ రిలీజ్ కాకముందే భాగ్యశ్రీకి ఆఫర్లు క్యూకట్టాయి. అయితే తొలుత ఈ సినిమాకు ఆమె ఓకే చెప్పారు.

సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా ఈ ముద్దుగుమ్మ క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. వైజయంతీ మూవీస్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలు కొత్త నిర్మించనున్న సినిమాలలో భాగ్యశ్రీని హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే భాగ్యశ్రీ బోర్సే ఎప్పటికప్పుడు సినిమాలు, తన షోలు, ఫోటోలు, ఇతర వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ట్రెండీ వేర్‌లో హాట్ హాట్ ఫోటో షూట్‌లు చేసి దానికి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తుంటారు. కొద్దిరోజుల క్రితం వైట్ కలర్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి నడుము అందాలను చూపిస్తూ భాగ్యశ్రీ చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది.

తాజాగా 2024కు ఎండ్ కాడ్ పడనున్న దశలో భాగ్యశ్రీ తన ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 2024కి ఇంత త్వరగా ఎండ్ కార్డ్ పడుతుందంటే నమ్మలేకపోతున్నా .. కొత్త ప్రారంభంతో కొత్త ఏడాది మన ముందుకు రాబోతోందని ఆమె పేర్కొన్నారు. నేను నవ్వాను, ఏడ్చాను, ఎన్నో కలలు కన్నాను.. కష్టాలు చూశాను కానీ నేను చెప్పేది ఒక్కటే.. మీ అందరికీ నేను కృతజ్ఞురాలిని అంటూ భాగ్యశ్రీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. కొత్త ఏడాది మీకు బాగా కలిసి రావాలని కోరుకుంటున్నామంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపా‌రు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకిపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్‌ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com